# ఇష్....ష్ష్....ష్ష్ !!

– శంకరమంచి పార్ధసారథి

ఇద్దరు వ్యక్తులు తగ్గుస్థాయిలో, కేవలం తమకు తమాత్రమే వినబడేట్లుగా మాట్లాకుంటున్నారంటే – అదిగో దాన్నే గుసగుస అంటారు. వాళ్ళిద్దరు గుసగుస లాడుకుంటున్నారంటారు.

సాదారణంగా పచ్చి నిజాలే ఈ గుసగుసల్లో చోటు చేసుకుంటాయి. నిజం చెప్పాలంటే ధైర్య ంకావాలనిగదా మన వాళ్ళుంటారు. – సరే – మనం పిరికి వాళ్ళం కాబట్టి, నిజాన్ని నిర్భయంగా చెప్పలేం కాబట్టి ఇలా గుసగుసలతో తృప్తి పడుతుంటాం.

పెళ్ళయిన కొత్తలో భార్యతో గుసగుసలాడతాం. ఆవేశంలో ఉత్సాహంలో ఏవేవో వాగ్దానాలు ఆవిడ చెవిలో చెప్పేస్తాం. అప్పుడు గొప్పగానే ఉంటుంది. దాంట్లో మహత్తరమైన కిక్కుంది. కాకపోతే ఆ తర్వాత్తర్వాత సదరు భార్యామణి గొంతు చించుకుని అరుస్తుంటే చేసిన వాగ్దానాలు ఏమైనాయని నిలేసి అడుగుతుంటే, పుట్టించిని దేవుడుతో మొదలెట్టి, పెళ్ళి చేయించిని పురోహితుడి వరకు అందరిపైనా నోరుచేసుకోవాలని, ఆపైన జుట్టుకూడా పీక్కోవాలనిపిస్తుంది. కాబట్టి గుసగుసలాద్వారా చెప్పిన విషయాలు సూటిగా గుండెల్లోకి దూసుకోపోయే ప్రమాదం ఉందని గ్రహించాలి – ఈ చిట్కాగాని తెలిస్తే మననాయకులు, పెద్దన్నయ్యలు ఎన్నికల సమయాల్లో భహిరంగ సభలకు స్వస్తి చెప్పి, ఇహ కొంప కొంపకి తిరిగి. ఓటర్ల చెవిలో గుసగుసలాడే ప్రమాదం ఉంది. ఆ తర్వాత జనం నిలేస్తే జుట్టు పీక్కునే ప్రమాదం గూడా ఉండనేవుంది. బహిరంగంగా ఏం కూసినా పట్టించుకోంగానీ, మా ఇంటికొచ్చి, నాచెవికొరికి ఆపైన చల్లారిపోతే వూరుకుంటామా ? నో నెవ్వర్.

ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే, మనం ఎవరితోనన్నా గుసగుసలాడి, చెవిదొరకాలంటే, ఆ వ్యక్తి మనకి బాగా దగ్గరివాడై ఉండాలి. ఇదిరూలు. చూస్తూ చూస్తూ శత్రువు చెవిలో నీ అంతం చూస్తాననలేం గదా ! ఒకవేళ దైర్యం చేసినా మనం

చెప్పింది అవతలి వాడుచేసిచూపించే ప్రమాదం గట్టిగా వుంది. అలాగే పక్కింటి మీనాక్షితో మీరు గుసగుసలాడటం, మీ భార్యగాని , ఆవిడ వల్ల ఆర్డరు పొందిని వాళ్ళుగాని చూసారంటే అసలు ఫాయిదాలతో సహా మీకుముట్టవలసిని ముక్క చివాట్లు ముట్టేయ్యటమే కాకుండా, ఆ పైన యాక్షన్ ఫిల్మ్ కూడా చూడాల్సి ఉంటుంది.

కాబట్టి గుసగుసలాడి ఆ సందర్భం వస్తే వెనకాముందు చూసుకోవటం ఉత్తమం. అందుకు భిన్నంగా పోతే ఏమవుతుందని మీరడక్కమునుపే నేనో పిట్టకథ చెపుతావినండి.

ఒకసారి, ఒకానొక వూళ్ళో ఓ మహానాయకుడు కాలం చెయ్యటం చేత బ్రహ్మాండమైన సంతాప సభ జరుగుతోంది. సంతాప సభలు బ్రహ్మాండంగానూ, సంతోషంగానూ జరుగుతాయా, అని నన్నడక్కండి జరుగుతాయ్ – అదంతే . ఆ రోజు ఆ సభలో అన్ని పార్టీ నాయకులుఅతి ఉత్సాహంగా పాల్గొన్నారట. సభ మొదలైంది. వక్తలు చనిపోయిని నాయకుడి గుణగణాలను చెప్పిఇ జనాన్ని చంపేస్తున్నారు. సరిగ్గా అదే సమయానికి వేదికపై ఆసీనుడైన మంత్రి గారు, తన ప్రక్కనే కూర్చున్న ప్రతిపక్షనాయకుడి చెవిలో ఏదో గుసగుసలాడేట్ట జోలపాటలాంటి ఉపన్యాసం వింటున్న జనం ఆ సంగతి పట్టించుకోలేదుగాని, ఒకానొక పత్రికాఫోటగ్రాఫర్ గట్టిగా ఆ దృశ్యాన్ని పట్టించుకుని వెంటనే ఫోట గూడా తీసాడు. మార్నాడు పత్రికి మొదటి పేజీలో ఆ ఫోటో వేసి, పైన ‘ వెదర్ రిపోర్టు ? ’ అని హెడ్డింగు కూడా పెట్టి జనంలోకి వదిలేరు.

అంతే ! అక్కడ్నించి మొదలైనాయ్ – ఊహగానాలు, కథలు. మంత్రిగారి పార్టీలోకి ఫలానా ప్రతి పక్షనాయకుడు వచ్చేస్తున్నాడు. కాదు, మంత్రిగారే ప్రతిపక్షంలోకి తన బలగంతో వెళ్ళిపోతున్నారు. అదీకాదు, ఇదీకాదు – ఇద్దరూ కలిసి వేరే పార్టీ పెడుతున్నారని , ఇలా మొదలయ్యి , మంత్రిగార్ని అధిష్టాన వర్గం పిల్చి చివాట్లు పెడితే, రామరామ నాకా ఛండాలపు ఉద్దేశాల్లేవంటే, మేం నమ్మమని వాళ్ళంటే, మంత్రిగారు చిన్నపుచ్చుకుని, కథ నిజమాయెగా అన్నట్లు, పార్టీలోంచి బయటపడి, ఆ ప్రతి పక్షనాయకుడ్నే కలుపుకుని వేరే పార్టీపెట్టార్ట. ఈ గొడవంతా అయ్యాక. ఒకరోజు మంత్రిగార్ని ఆయన సొంత పెళ్ళాం అడిగిందట ఆరోజు సంతాపసభలో వాడి చెవిలో గుసగుసలాడిన విషయం ఏమిటని. మంంత్రిగారు ఫిలాసఫిక్కుగా నవ్వి, వెర్రిదానా అందర్లాగే నువ్వూ అపోహపడుతున్నావ్ – ఆరోజు అప్పటి అపొజిషన్ ( ఇప్పుడు పొజిషన్లో వున్నాడు కదా ) ఖద్దరు చొక్కాపై కాఫీ పడింది చూసుకోలేదా అని అడిగానంతే – అని బదులిచ్చాడు.

కాబట్టి గుసుగుసలాడటానిక్కూడా సమయం, సందర్భం ఉంటాయి. మంచిచెడు చూసుకోవాలి. తొందరపడితే చరిత్రయ్యే ప్రమాదం ఉంది. అంచేత ఎప్పుడూ ఎక్కడ

ఎలా అనే త్రిసూత్ర పథకాన్ని మన గుసుగుసలకి వర్తింప చేసుకుంటూ, విన్నవి, చదివినవి, చూసిన వాడిని గురించి గుసగుసలాడుకుందాం.

అసలు కొన్ని గుసగుసల గురించి మనం అట్టే పట్టించుకోనక్కర్లేదు. ఉదాహరణకి, ప్రఖ్యాత సినిమా హీరో, అదే లెవల్ హీరోయిన్ చెవి కొరికేస్తున్నట్లుగా చూడటం జరిగితే – మనం పెద్దగా పట్టించుకోనక్కర్లేదు. కారణం మీకూ తెల్సు. అలాగే స్వపార్టీ వాళ్ళు గుసగుసలాడుకున్నా – డోంట్ బాదర్ – జస్ట్ రోటీన్. అలాకాక , వేరు వేరు పార్టీల వాళ్ళు గానీ, సినిమా హీరో మంత్రిగారి చెవు పక్కనే చేరితే గాని, వైస్ వెర్సాగానీ, సెన్సార్ బోర్డు మెంబరుకి , ప్రొడ్యూసర్ పార్టీ ఇచ్చినాగాని ....కొంచెం ఆలోచించాల్సిన విషయాలు.

కాబట్టి ఈ గుసగుసలు భాగోతాన్ని జాగ్రత్తగా చిత్తగిస్తే కావల్సినంత మెదడుకి మేత కావాలంటే ట్రైచేసి చూడండి.

------- అయ్యిపోయింది -------